జై శ్రీమన్నారాయణ!

పరమహంస పరివ్రాజకాచార్యులు
శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామనుజ చిన్న జీయర్ స్వామి వారు
ఆదేశించిన "గీతాజ్యోతి" లోని బాలల చిత్రగీత నుంచి 30 శ్లోకాలు మనందరికీ
సుపరిచితమే. బాలలు ఈ గీతా శ్లోకాల ఆధారంగా చిత్రాలు వేయవచ్చు.
శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు గారు (6-2-1910 టు 9 --11 -1985)
రచించన "తెలుగు గీతలు" (1970 లో ప్రచురించిన) నుంచి "తేటగీతి" పద్యాలు
ఆ శ్లోకాలతో పాటు, శ్రీ స్వామి వారి అనుగ్రహం తో ప్రచురిస్తున్నాం.
శ్రీమాన్ శ్రీరంగాచార్యులు గారు , ( కానుమోలు) ఆంధ్రా యూనివర్సిటీ ,
1980 లో యోగా కోర్సు మొదలు పెట్టారు. మరియు సంగీత , సాహిత్యాలలో నిష్ణాతులు.
'నయాగురుకుల్ ' అనే సంస్థ స్థాపించి, విద్యాదానము, మరియు
అనేక సాంఘిక సేవా కార్యక్రమాలు చేసేవారు.
వీరు శ్రీమాన్ రామకృష్ణ, (వికాసతరంగిణి, మాసాబ్ టేంక్) గారికి పితృవర్యులు.

---

1.1(1)

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాండవాశ్చైవ కిమ కుర్వత సంజయ!

పూజ్యమగు కురుస్థలిలోన పోరుసల్ప
ఉభయపక్షాలు కూడిరి యుత్సహించి
పాండవేయులు మావారు పట్టు విడక
చేసినది యేది సంజయ చెప్పుమయ్య!

---

1.14(2)

తత శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ |
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ||

తెల్ల గుఱ్ఱములు కలుగు తేరు మీద
మాధవుండును పాండవ మధ్యముండు
నిలిచి యుండిరి ఇంపుగా నిరతి మెరయ
దివ్య శంఖముల్ లూదిరి తేజమలర

1-47(3).

ఏవ ముక్త్వాఽర్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్ |
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్న మానసః ||

వెళ్ళబోసెను హృదిలోని వేద నంత
జార విడిచెను విల్లంబు తేరి మీద
గుండెలోనున్న శోకంబు గూడు కట్ట
గోడుబెట్టుచు పార్థుండు కూలినాడు.

2-13(4).

దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా |
తథా దేహాంతర ప్రాప్తిః ధీరస్తత్ర న ముహ్యతి ||

దేహమందున మార్పుల తీరుచూడు
ముద్దులొల్కు కౌమారమ్ము మొదటగల్గు
యౌవనుడు తుదిని ముసలి యగుటలేద ?
మరణము మనకు మరియొక మార్పుకాదె !

2-22(5).

వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి |
తథా శరీరాణి విహాయ జీర్ణాని అన్యాని సంయాతి నవాని దేహీ ||

మాసిపోయిన దుస్తులు మార్చివైచి
వేడ్కతో గ్రొత్త బట్టలు వేసినట్టు
ప్రాతదేహము నావల్ బారవైచి
మార్చుకొనుదేహి దేహమున్ మరణమందు.

2-58(6).

యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః |
ఇంద్రియాణీంద్రియార్థేభ్యః తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ||

తనదు నంగము లన్నిటి తలపులోన
లోనికిసిలాగి తాబేలు లొంగదీయు-
నట్టిరీతి యోగివరుడు పట్టుబట్టి
పిషయములు సింద్రియమ్ముల పేరుచేసి
సిశ్చలంబుగు బుద్ధితో సిరతిసిలచు.

---

2-70(7).

ఆపూర్యమాణ మచల ప్రతిష్టం సముద్రమాపః ప్రపిశంతి యద్వత్ |
తద్వత్ కామాః యం ప్రపిశంతి సర్వే స శాంతి మాప్నోతి న కామకామీ ||

సాధు యోగులు గంభీర సాగరములు
పిషయవాహినుల్ జొరబడ పీసమైన
కలతజెందక ఆత్మలో మెలగుచుండి
సిశ్చలంబుగు మనసుతో సిలతురెపుడు.

---

3-14(8).

అన్నా ద్భవంతి భూతాని పర్జన్యా దన్న సంభవః |
యజ్ఞా ద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మ సముద్భవః ||

అఖిల భూతములును బుట్టు నన్నమందు
పంటలకు కారణము గద వర్షమిలను
యజ్ఞములజేయ వర్షము లవనిగురియు
అవసరము కర్మకాండలు యజ్ఞములకు.

---

4.36(9)

అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః |
సర్వం జ్ఞాన ప్లవేనైవ వృజినం సంతరిష్యసి ||

పాపులందు నీవు పరమ పాపివైన
దిగులు చెందంగ బనిలేదు దిక్కులేక,
నాణ్యమైనట్టి నీకొక జ్ఞాననౌక

పాప జలధిని దాటించ పదిలపడగ.

5.10 (10)

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః |
లిప్యతే న స పాపేన పద్మపత్ర మివాంభసా ||

ఫలము పరమాత్మునకు సమర్పణముజేసి
కర్మములజేయ వానిని గట్టబోవు,
పాపపంకిల మంటదు వానికెపుడు
తామరాకును నీరమ్ము తడుపునటుల.

సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు.
1వ అక్టోబర్, 2005